01ATP06F_01ATP06F.qxd 06-04-2025 PM 11:29 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 07 ఏప్రిల్ 2025 పేజీలు : 04

నేత్రపర్వంగా రాములోరి కళ్యాణం

- వాడవాడలా ఘనంగా శ్రీరామన వేడుకలు- నగరంలో వేడుకల్లో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్

అనంతపురం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త బ్యూరో

శ్రీరామనవమి వేడుకలు అనంతపురం నగరంలో ఆదివారం వాడవాడల కన్నుల పండుగ జరిగాయి. రామాలయాలు భక్తులతో కిటికీటలడాయి. రాములోడి పెళ్లి చూసేందుకు ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతపురం నగరం రామస్మరణతో పునీతమయింది . శ్రీరామ నవమి ని పురస్కరించుకొని వాడవాడలా సీతారాముల కళ్యాణం మహోత్సవాలు రమనీయంగా సాగాయి.

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో కాషాయ వస్త్రధారణ లో భక్తులు శ్రీరాముని జెండాను, కాసాయి టోపీ లతో, రుమాళ్లతో బైకుల పైన జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నగరం లో ప్రదర్శన నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శనతో రోడ్ లు కాషాయమయం అయింది. ట్రాక్టర్లో రాష్ట్ర మంత్రి,ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ తదితర నాయకులు ఆసీను లు కాగా యువతను ప్రతి ఒక్కరిని ఉత్సాహ పరుస్తూ ర్యాలీ ముందుకు సాగింది. జిల్లాకే తలమానికంగా ఉన్న ఒకటో రోడ్డు లోని శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయ వేద పండితులు నరసింహ శాస్త్రి హిందూ సంప్రదాయంలో ఉన్న కల్యాణ తంతును నిర్వహిస్తూ వేదమంత్రోచ్చారణలతో మంగళ వాయిద్యాలతో మాంగల్య ధారణ చేశారు. గత పది రోజుల నుండి భక్తులు ఒలిచిన గోటి తలంబ్రాలతో, అయోధ్య, ఒంటిమిట్ట ల నుండి తెప్పించిన వాటితో నేత్ర మనోహరంగా తలంబ్రాలు నిర్వహించారు. సాయంత్రం సీతారాములు సర్వాంగ సుందరంగా అలంకరించుకొని భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. అదేవిధంగా రామచంద్ర నగర్ లోని కోదండ రామాలయంలో ఉదయం

నుంచి శ్రీరామనవ వేడుకలు ఘనంగా ఆలయ ముఖ్యులు బిఎస్ఎన్ఎల్ రాజశేఖర్ రెడ్డి, తదితర ముఖ్యులు, వేద పండితులు శ్రీరామనవ వేడుకలను పర్యవేక్షించారు. అలాగే శ్రీనివాస్ నగర్ లోని శ్రీ రామాలయంలో ఆలయ ధర్మకర్త ఆళ్లగడ్డ రాము దంపతులు సీతారాముల కళ్యాణం ఉత్సవం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అతి పురాతనమైన పాత ఊర్లోని సున్నపుగేరి నందు ఉన్న రామాలయంలో విశేష పూజలు నిర్వహించారు. రైల్వే ఫీడర్ రోడ్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఆలయ అర్చకులు సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. ప్రతి మందిరములోనూ స్వామివారికి ప్రత్యేక అలంకరణ కళ్యాణోత్సవాలను నిర్వహించారు.

కొన్ని స్వచ్ఛంద సంస్థలు, రామ భక్తులు నగరంలోని ప్రధాన కూడళ్లలో పానకాలు, మజ్జిగ, వడపప్పు లను భక్తులకు పంపిణీ చేశారు. నగరంలోని పాతూరులో సాయంత్రం యువతను ఆకర్షించే ఉట్ల పరుష కేరింతలు, తప్పట్లతో ఆనందోత్సవాల మధ్య సాగింది.

ఆదర్శప్రాయుడు శ్రీరామచంద్రుడు

- పల్లెల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ఎద్దుల పందేలు
- నవమి నాడు మరువ ఆంజనేయస్వామి గుడి వద్ద ఉట్ల పరుస వేడుకలు
- నిమ్మల శ్రీధర్ సాయంతో రాతిదూలం లాగుడు పోటీలు
- సిఐ బోయ శేఖర్ చేతుల మీదుగా రాతిదూలం లాగుడు పోటీలు ప్రారంభం
- వందలాదిమంది భక్తులకు భోజన వసతి కల్పించిన టిడిపి నేత నిమ్మల శ్రీధర్
- రాష్ట్ర బిసి సంక్షేమశాఖా మంత్రి సవితమ్మ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేత

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ

విజేతలకు బహుమతులు అందచేస్తున్న మంత్రి

గోరంట్ల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

అనాదిగా వస్తున్న గ్రామీణ ప్రాంత పోటీలకు ప్రోత్సాహం కల్పిస్తూ తన సొంత ఖర్చులతో పవిత్ర శ్రీరామనవమి పండుగ సందర్భంగా రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించి ఆనాటి సాంప్రదాయాలను ప్రజలకు గుర్తు చేసి నవమి వేడుకలకు కొత్త ఊపును తెచ్చాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోల్డ్‌షాప్ యజమాని నిమ్మల శ్రీధర్. గోరంట్ల మండల కేంద్రంలోని మరువ శ్రీఆంజనేయస్వామి ఆలయం వద్ద శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన రాతిదూలం లాగుడు పోటీలకు శ్రీసత్యసాయి జిల్లా, అనంతపురం, కడప జిల్లాల నుండి పెద్దఎత్తున ఈ పోటీల్లో పోటీదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సిఐ బోయ శేఖర్ చేతుల మీదుగా పోటీలను ప్రారంభించారు. ఇలాంటి పోటీలు మన సంస్కృతి సాంప్రదాయాలకు ఆనవాళ్లుగా నిలుస్తాయని పోటీలు నిర్వహించిన నిమ్మల శ్రీధర్‌ను గోరంట్ల మండల తెలుగుదేశంపార్టీ కన్వీనర్ సోమశేఖర్ అభినందించారు. గోరంట్ల పట్టణంలోని మరువ ఆంజనేయస్వామి ఆలయం వద్ద నిర్వహించిన రాతిదూలం లాగుడు పోటీలకు వివిధ ప్రాంతాల నుండి 8 జతల ఎద్దులు పోటీలో పాల్గొన్నాయి. గోరంట్ల మండలం తెలుగుదేశంపార్టీ యువనాయకులు నిమ్మల శ్రీధర్ పట్టణంలో మరువ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఎడ్ల పందాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సవితమ్మ హాజరయ్యారు. ముందుగా ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 25 వేల రూపాయలు, రెండవ బహుమతి 15 వేలు, మూడవ బహుమతి 10 వేల రూపాయలను మంత్రి సవితమ్మ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మంత్రి సవితమ్మ మాట్లాడుతూ మానవుల జీవితానికి అత్యంత సన్నిహితంగా మెలిగిన అవతారం రామావతారమని, తండ్రి మాట జవదాటని కుమారునిగా సత్య ధర్మ పాలకుడిగా ,ప్రజలందరికీ ఆరాధ్యుడైన శ్రీరాముని జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి అన్నారు. పల్లెల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ఎద్దుల పందాలు అని మంత్రి సవితమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు బాలకృష్ణచౌదరి, సుబ్బారెడ్డి, నాగేనాయక్, కసిరెడ్డిపల్లి రాజారెడ్డి, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, కక్కల రఘునాథరెడ్డి, జయరాం, జనసేన మండల అధ్యక్షులు సంతోష్‌కుమార్, కమ్మవారిపల్లి సుధాకర్‌రెడ్డి, ఉమర్‌ఖాన్, జనసేన సురేష్, డీలర్ వెంకటేశు, పాగుతోట వెంకటేష్, బొబ్బిలి రాము, వాల్మీకి సోమశేఖర్, మామిడికాయల హరి, లక్ష్మినరసింహ, తదితరులు పాల్గొన్నారు.

రాతి దూలం లాగుడు పోటీల్లో పరిగెడుతున్న ఎద్దులు

సిఐ శేఖర్ చేతుల మీదుగా పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

ఒక చాయ్ వాలాను ప్రధానమంత్రి చేసినటువంటి గొప్ప పార్టీ బిజెపి

- మోది నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి చెందుతోంది
- రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, మెదక్ జిల్లా ఎంపీ రఘునందన్ రావు

బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీ రఘునందన్ రావు

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

అనంతపురం సిటీ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ఒక చాయి వాలను ప్రధానమంత్రి చేసినటువంటి గొప్ప పార్టీ బిజెపి అని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,మెదక్ ఎంపీ రఘునందన్ రావు లు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ 46వ వ్యవస్థాపక దినోత్సవాన్ని బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ,మెదక్ జిల్లా ఎంపీ రఘునందన్ హాజరయ్యారు. తొలుత పార్టీ జెండా ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1981లో స్థాపించినప్పుడు కేవలం రెండు సీట్లతో ప్రయాణం మొదలుపెట్టిందని, ఈరోజు ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించడం వెనుక కొన్ని కోట్ల మంది కార్యకర్తల త్యాగాల వలనే ఈ స్థాయికి చేరగలిగిందన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రారంభించినప్పటి నుంచి నేటి వరకు అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలందరికీ కూడా పాదాభివందనాలన్నారు. బిజెపిలో ఎటువంటి కుటుంబం నేపథ్యం లేకుండా, ఆర్థికంగా బలంగా లేకున్నా దేశం పట్ల ధర్మం పట్ల చిత్తశుద్ధి ఉంటే గొప్ప నాయకుడు కాగలిగారని పేర్కొన్నారు.ఇందుకు నిదర్శనంగా ఎంతోమంది ప్రస్తుతం ఎంపీలు ఎమ్మెల్యేలు, మంత్రులుగా చూస్తున్నామన్నారు.స్వాతంత్రం వచ్చిన మొదటి ప్రధానమంత్రి అయిన నెహ్రూ వారి యొక్క కుటుంబ చేసినటువంటి తప్పిదాలు సంస్కరణలు వల్ల మన దేశం ఏ విభాగంలో ను ప్రపంచంతో పోటీ పడలేక పోయిందన్నారు. నరేంద్రమోడీ ప్రధాన మంత్రి అయ్యాక వాటిని ఒక్కొక్కటి మార్చుకుంటూ భారత దేశ ప్రజలకు అనుకూలంగా ఎన్నో సంస్కరణలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో చేశామని, ఆర్థికంగా 11వ స్థానంలో ఉన్నటువంటి మనం మోడీ నాయకత్వంలో నాలుగో స్థానానికి వచ్చామని ఇది మన అందరికీ గర్వకారణమని కొనియాడారు.బిజెపి మీద ప్రజలకు ఎంతో ప్రగాఢ విశ్వాసం నమ్మకం కలిగిందని,దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల మీద పోరాడాలని కార్యకర్తలకు వారు దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు సంది రెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి, చిరంజీవి రెడ్డి, రత్నమయ్య, అల్లాడి రామచంద్రయ్య, జగన్మోహన్, దేవిరెడ్డి లక్ష్మీదేవి,కిరణ్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు అశోక్ రెడ్డి, విశ్వనాథ్, మండల అధ్యక్షులు రాజేష్, లక్ష్మణ్ చిరంజీవి, తరుణ్, ప్రదీప్, చంద్రమోహన్,ప్రభాకర రెడ్డి, నాగరాజు,శివ, దామోదర్, మల్లీశ్వరి ,ఆనంతకుమారి మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

నీలకంఠాపురం దేవస్థానములలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

మడకశిర ఏప్రిల్ 06 ప్రభాతవార్త

మండల పరిధిలోని నీలకంఠపురం గ్రామంలో శ్రీరామనవమి వేడుకలను ఆదివారం నీలకంఠపురం దేవస్థానములలో ఘనంగా నిర్వహించారు. ఆలయ మాడ వీధుల్లో శ్రీ రాములవారి పాదుకలను తన తలపైన పెట్టుకొని రఘువీరా ఆలయ ప్రదక్షణ చేశారు. నీలకంఠాపురం లో శ్రీరామ నవమి వేడుకలను ఈరోజు భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని అర్చకులు స్వామి వారికి పంచామృత అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం స్వామివారిని పల్లకిలో ఆలయ మాడవీధుల్లో భక్తులు తమ భుజాలపైన స్వామి వారిని మోస్తూ శ్రీరామ జపం చేస్తూ స్వామివారిని మాడ వీధిలో ఊరేగింపుగా తీసుకొచ్చి స్వామివారికి మహామంగళారతిని ఇచ్చి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి మరియు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

స్వామి వారి పాదుకలను మోస్తున్న రఘువీరా

నిజాలను నిర్భయంగా రాస్తున్న ప్రజల పక్షాన నిలుస్తున్న వార్త దినపత్రికకు 29 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎం.వాగేష్, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, అమరాపురం, మడకశిర నియోజకవర్గం
సుధాకర్, గ్రామ కార్యదర్శి అమరాపురం మేజర్ గ్రామ పంచాయతీ , మడకశిర నియోజకవర్గం

వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజల పక్షాన అక్షర పోరాటం చేస్తున్న వార్త జాతీయ దినపత్రికకు వార్షికోత్సవం శుభాకాంక్షలు
AEOలు శ్రీనివాసులు ఫయాజ్
లీనా వసుంధర వ్యవసాయ అధికారిణి, పామిడి.

వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిత్యం ప్రత్యేక కథనాలను అందిస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్న వార్త జాతీయ దినపత్రికకు 29వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలతో...
శ్రీధరమూర్తి తహశీల్దార్, పామిడి.
జి.లక్ష్మినారాయణరెడ్డి డిప్యూటి తహశీల్దార్
శామ్యూల్ బెంజిమెన్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్
విజయ్‌కుమార్, రీసర్వే డిప్యూటి తహశీల్దార్
VROలు రమావత్ భార్గవి, సునీతా బాయి, సుధీర్ బాబు, రాజారెడ్డి, పరంజ్యోతి, శ్రీనివాసులు, త్రివేణి, భాగ్యమ్మ, ఎర్రినాగప్ప, జ్యోష్ణ, గోపాల్‌రెడ్డి

నిజాలను నిర్భయంగా రాస్తూ, ప్రజల పక్షాన నిలుస్తున్న వార్తకు 29 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కెంకెర ఈరన్న
మండల పరిషత్ అధ్యక్షుడు అమరాపురం మండలం మడకశిర నియోజకవర్గం శ్రీ సత్యసాయి జిల్లా

జన్మదిన శుభాకాంక్షలు
మడకశిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, పిలిస్తే పలికే నాయకుడు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీ గుండుమల తిప్పేస్వామి అన్నగారికి జన్మదిన శుభాకాంక్షలు. ఇట్లు. మీ....
కరేగౌడు, హెంజేరు సిద్ధేశ్వరస్వామి ఆలయ కమిటి చైర్మన్, హేమావతి గ్రా॥, అమరాపురం మం॥, మడకశిర నియోజకవర్గం

జన్మదిన శుభాకాంక్షలు
మడకశిర మాజీ ఎమ్మెల్సీ శ్రీ గుండుమల తిప్పేస్వామి అన్నగారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ...
H.P. హనుమంతరాయ తమ్మడేపల్లి టిడిపి పంచాయతీ కన్వీనర్, అమరాపురం మండలం మడకశిర నియోజకవర్గం

మడకశిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, పిలిస్తే పలికే నాయకుడు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీ గుండుమల తిప్పేస్వామి అన్నగారికి జన్మదిన శుభాకాంక్షలు. ఇట్లు... మీ....
కనకనపల్లి మంజు తారక్ నియోజకవర్గ టిడిపి బిసిసెల్ ఉపాధ్యక్షుడు, అమరాపురం మం॥, మడకశిర నియోజకవర్గం

జన్మదిన శుభాకాంక్షలు
మడకశిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, పిలిస్తే పలికే నాయకుడు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీ గుండుమల తిప్పేస్వామి అన్నగారికి జన్మదిన శుభాకాంక్షలు.
కెంకెర తమ్మరాయప్ప TDP యువ నాయకుడు, హేమావతి పంచాయతి అమరాపురం మం॥, మడకశిర నియోజకవర్గం.

జన్మదిన శుభాకాంక్షలు
మడకశిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, పిలిస్తే పలికే నాయకుడు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీ గుండుమల తిప్పేస్వామి అన్నగారికి జన్మదిన శుభాకాంక్షలు.
HAPPY BIRTHDAY ANNA
బాలేపల్లి రాజు నియోజకవర్గ TNTUC అధ్యక్షుడు గుడిబండ మం॥ మడకశిర నియోజకవర్గం
బాలేపల్లి నారాయణప్ప సర్పంచ్, గుణేమారుబాగలు గుడిబండ మం॥ మడకశిర నియోజకవర్గం

మడకశిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, పిలిస్తే పలికే నాయకుడు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీ గుండుమల తిప్పేస్వామి అన్నగారికి జన్మదిన శుభాకాంక్షలు. ఇట్లు... మీ....
వి.అగ్రహారం నవీన్‌కుమార్ జిల్లా TNSF ప్రధాన కార్యదర్శి అమరాపురం మం॥, మడకశిర నియోజకవర్గం

జన్మదిన శుభాకాంక్షలు
మడకశిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, పిలిస్తే పలికే నాయకుడు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీ గుండుమల తిప్పేస్వామి అన్నగారికి జన్మదిన శుభాకాంక్షలు.
ఎస్.కె.చంద్రశేఖర్‌గుప్త TDP యువ నాయకుడు, శ్రీ బాలాజీ ఇండస్ట్రీస్ యజమాని, అమరాపురం మడకశిర నియోజకవర్గం.

అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల బ్రహ్మరథోత్సవం

స్వామివారిని పల్లకిలో తీసుకొస్తున్న దృశ్యం, బ్రహ్మరథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పులమతి గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం విశేష పూజలు జరిగాయి. ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా శ్రీఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీసీతారాముల ఉత్సవ విగ్రహాలకు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జై శ్రీరామ్ నినాదాలతో శ్రీసీతారాముల ఉత్సవ విగ్రహాలను ఆలయం నుండి ప్రత్యేకంగా అలంకరించిన రథం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఉత్సవ విగ్రహాలను రథంపై కూర్చుండబెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు జై శ్రీరామ్ నినాదాలతో రథోత్సవాన్ని కొనసాగించారు. రథం ఆలయం నుండి బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ రథోత్సవ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు అశ్వర్థనారాయణ, గ్రామ పెద్దలు జె.కె ప్రభాకర్, నరసింహప్ప, మారుతిప్రసాద్, కొటిపన్నలతోపాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు

గోరంట్ల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గోరంట్ల మండల భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ నేతృతంలో పట్టణంలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా చేపట్టారు. సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆదేశాల మేరకు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. భారతీయ జనతాపార్టీ గోరంట్ల మండలంలోని ప్రతి కార్యకర్త ఇంటిపైన జెండా ఎగురవేయడం జరిగింది. అలాగే బిజెపి కార్యాలయంలో గోరంట్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ అధ్యక్షతన భారతీయ జనతాపార్టీ జెండా ఎగురవేసి మిఠాయిలు పంచుకొని ఒక పండుగలాగా ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంకర్‌రెడ్డి, నాగరాజుయాదవ్, ఈశ్వర్‌రెడ్డి, భజంత్రీ శంకర, గంగాధర్, ముంతాజమ్మ, కాటేపల్లి అశ్వర్థ, యువమోర్చా మండల అధ్యక్షులు కొర్రు ఆంజనేయులు, కాచర్ల హరీష్, కాటేపల్లి నరేష్, అశోక్, లక్ష్మీదేవి, రామంజినమ్మ, తుకారం, జెకె జగన్, గుంటిపల్లి చంద్ర, కొత్తిమీర వెంకటేష్, ముద్దుకృష్ణ, జగన్‌నాయక్ పాల్గొన్నారు.

కట్టకిందపల్లి లో కన్నులపండువగా శ్రీ సీతారాముల కళ్యాణం

అనంతపురం రూరల్,ఏప్రిల్ 06 ప్రభాతవార్త

సీతారాముల కళ్యాణం సందర్భంగా గ్రామం లో కుందేల పారాట నిరూపిస్తున్న దృశ్యం.

శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు, మహిళా లుహాజరయ్యారు. ఆదివారం అనంతపురం రూరల్ మండలం కట్ట కింద పల్లి లో ఉన్న శ్రీ సీతారాముల దేవాలయంలో గ్రామం లోని పెద్దల కుటుంబాల చేతుల మీదుగా శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంచిపెటి అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్ రెడ్డి, బోనగిరి కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్ నీరు గంటి నారాయణరెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామంలోని మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

గ్రామంలో సీతారాములను ఊరేగిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, ఏప్రిల్ 06 ప్రభాతవార్త

అనంతరం మండల పరిధిలోని కక్కలపల్లి కాలనీ, కక్కలపల్లి, రుద్రంపేట, ఏ నారాయణపురం, అనంత రూరల్, రాజీవ్ కాలనీ, పాపంపేట, రాచానపల్లి, కొడిమి, ఎన్ ఎన్ కుంట, అక్కంపల్లి, కురుకుంట, కామారుపల్లి, చిన్నంపల్లి, సోమల దొడ్డి, తాటిచెర్ల, కాటిగాని కాలువ, ఉప్పరపల్లి, ఆకుతోటపల్లి, ఇటుకలపల్లి, కందుకూరు, చియ్యేడు, పూలకుంట, మనీలా గ్రామపంచాయతీ లోని ఆలయ కమిటీ చైర్మన్ లు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజల ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించి, గ్రామాలలో సాయంకాలం సీతారాముల విగ్రహాలను గ్రామ వీధులలో ఊరేగించి శ్రీరామనవ వేడుకలు ఘనంగా నిర్వహించి, అనంతరం స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రత్నశ్రీ

అమరాపురం ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మడకశిర మార్కెట్ యార్డ్ కమిటీ యందు అమరాపురం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి శ్రీ బాలాజీ ఇండస్ట్రియల్ యజమాని ఎస్.కె చంద్రశేఖర్ గుప్త సతీమణి రత్న శ్రీ ని మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ఎంపిక చేయడం పట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మార్కెట్ యార్డ్ కమిటీలో డైరెక్టర్ గా నియామకమునకు కృషిచేసిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మరియు టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి లకు మరియు మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు రత్నశ్రీ చంద్రశేఖర్ గుప్తాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బిజెపి జెండాను ఎగురవేస్తున్న బిజెపి నాయకులు

మడకశిర ఏప్రిల్ 06 ప్రభాతవార్త

మడకశిర పట్టణంలోని పెనుకొండ రోడ్ లోని సుకన్యా ఆసుపత్రి ఆవరణంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం బిజెపి జెండా ఆవిష్కరించారు. 1980 ఏప్రిల్ 6 తేదీన దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి అధ్యక్షతన ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీ అప్పటినుంచి ఇప్పటివరకు ఎదురైన ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని సవాలు గురించి మాట్లాడుతూ నేడు భారతదేశంలో అధికారంలో ఉంటూ పేద ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన అనేక పథకాలు పై వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్. కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇన్చార్జ్ కె ఆర్ వి గుప్తా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెలవాయి నాగరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు సి ఎల్ లెంకప్ప మార్కెట్ యార్డ్ జిల్లా కన్వీనర్ సుబ్బారాయుడు డాక్టర్ మారుతి ప్రసాద్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ పట్టణ ఉపాధ్యక్షులు భాను దాస్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నారాయణప్ప ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి అంపన్న బూత్ అధ్యక్షులు ప్రకాష్ నరసింహప్ప నారాయణప్ప ఈరే గౌడ్ ఈ. ఆంజనేయులు నడవాలి నారాయణప్ప రాజప్ప భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా పానకం పెసర బ్యాళ్ళు పంపిణీ చేశారు.

లేపాక్షి శ్రీరామాలయంలో భక్తజన సందోహం నడుమ

శ్రీసీతారాముల కళ్యాణం

శ్రీసీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలోని శ్రీరామాలయంలో ఆదివారం శ్రీసీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని రామాలయం ఆవరణలో కళ్యాణోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసీతారాముల ఉత్సవ విగ్రహాలకు అర్చకులు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం పుష్పాలు, ఆభరణాలతో స్వామివారి విగ్రహాలను అందంగా అలంకరించారు. వేద పండితులు ఆనందశర్మ వేదమంత్రాలు ఆలపిస్తుండగా ఆలయం నుండి శ్రీరామచంద్రుని విగ్రహాన్ని ఊరేగింపుగా కళ్యాణ మంటపానికి తీసుకువచ్చారు. శ్రీరామచంద్రున్ని వరుడుగా తీర్చిదిద్దారు. అనంతరం ఆలయం నుండి శ్రీసీతాదేవిని వధువుగా నాగలమడక రవికుమార్ ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఆ తర్వాత శ్రీరామచంద్రుని కాశీయాత్రకు తీసుకువెళ్లి వేదమంత్రాల నడుమ కాశీయాత్ర కార్యక్రమాన్ని పూర్తి చేసి కళ్యాణమంటపానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణోత్సవాన్ని వేదపండితులు ఆనందశర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి విచ్చేసిన భక్తులకు పానకం, పెసర బేడలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్రసమరయోధుడు వెంకటనారణప్ప కుటుంబ సభ్యులు 200 మందికి పైగా పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

విరాళం అందజేస్తున్న నీలకంఠారెడ్డి

గోరంట్ల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మండలంలోని కోట కమ్మవారిపల్లి పంచాయతీ పరిధిలోని చుండూరువాండ్లపల్లి గ్రామంలో నూతన నిర్మాణ దశలో వున్న శ్రీఆంజనేయస్వామి ఆలయానికి గాను మండల తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు ఎర్రయ్యగారిపల్లి గ్రామానికి చెందిన నీలకంఠారెడ్డి దంపతులు తమ వంతుగా 50 వేల రూపాయల విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు అందచేసి తమ భక్తి భావాన్ని సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయ నిర్వాహకులు చుండూరు నరేంద్రరాయల్‌కు తమ విరాళాన్ని అందచేశారు. అనంతరం దాతలను ఆలయ నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

అగళి ఏప్రిల్ 6 ప్రభాతవార్త

అగళి మండలంలో శ్రీరామనవమి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు అగళి మారు నగర్ లో వెలసిన ఆంజనేయ స్వామి సీతారామ లక్ష్మణ స్వాములను వేకువ జాము నుండే అభిషేకాలతో వివిధ రకాల పూల తో మామిడి అరటి తోరణాలతో అలంకరించారు అదేవిధంగా ఆంగ్లి చెరువు కట్ట కింద ఆంజనేయస్వామి మూల విరాట్ ను పాలు పెరుగు నెయ్యి చక్కెర జరకాల పండ్లతో అభిషేకాలు నిర్వహిం చారు తమలపాకులతో హారం చేశారు వివిధ రకాలపులతో చూడముచ్చటగా అలంకరించారు మహా మంగళహారతి అనంతరం పానకం పెసర బ్యాళ్లను పంపిణీ చేశారు మారుతి నగర్ లోని సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో హారతి అనంతరం పానకం పెసరపప్పును పంపిణీ చేశారు ఆకలి బసవన్న గుడి దేవాలయంలో సీతా రామాంజనేయ స్వామి ని అలంకరించారు పానకం పెసర బెల్లం పంపిణీ చేశారు బొమ్మసనపల్లి ఆంజనేయస్వామి దేవాలయం కోడి పల్లి ఆంజనేయ స్వామి దేవాలయం దేవరపల్లి ఆంజనేయస్వామి దేవాలయం రాముడు ఆంజనేయస్వామి దేవాలయం రామనపల్లి ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు

పేకాట స్థావరాలపై దాడులు

ధర్మవరం,ఏప్రిల్ 6, ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని రాజేంద్రనగర్ లక్ష్మీ నగర్ ప్రాంతాలలో పేకాట స్థావరాలపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించి జూదరులను అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఆదివారం రైల్వే ట్రాక్ లక్ష్మీ నగర్ ప్రాంతంలో 7 మంది జూదరులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 10,320 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు టూ టౌన్. సీఐ రెడ్డప్ప తెలిపారు. ఈ దాడులలో తనతోపాటు తన సిబ్బంది బాలాజీ, విశ్వనాత్, అబ్దుల్ లు పాల్గొన్నారని తెలిపారు.

కమనీయం సీతారాముల కళ్యాణం

- పురవీధులలో ఊరేగిన సీత రామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహాలు

విశేష పూజలు అందుకుంటున్న సీతారామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహాలు

బత్తలపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మండలంలో శ్రీరామనవమిని పురస్కరించు కొని వేద పండితులు పలు గ్రామాలలో సీతారామ కళ్యాణం కన్నుల పండుగల నిర్వహించారు. ఆదివారం శ్రీరామనవమి పండుగను మండలంలోని పలు గ్రామాలలో రామాలయాలలో ఘనంగా నిర్వహించారు. దీంతో మండలంలో పండుగ వాతావరణం నెలకొంది. అదేవిధంగా మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన సంఘమేశ్వర క్షేత్రంలోనూ, పోట్లమర్రి, లింగారెడ్డిపల్లి, గుమ్మల్లకుంట, రాఘవంపల్లి, ముష్టూరు, సంగాల, అప్పరాచెరువు, తంబాపురం, జలాలపురం, వేల్పుమడుగు ,గంటాపురం, నల్లబోయనపల్లి, కాటమకుంట, కట్టకిందపల్లి, డి.చెర్లోపల్లి తదితర గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. లింగారెడ్డిపల్లి,గుమ్మల కుంట,బత్తలపల్లి,కాటమకుంట గ్రామాల లో అందంగా అలంకరించిన సీతా రాముల విగ్రహాలకు వేద పండితులు కళ్యాణం నిర్వహించారు. ఈ వేడుకలు చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని కనులారా వీక్షించారు. కళ్యాణోత్సవం అనంతరం సాయంత్రం ఆయా గ్రామాల పురవీధుల్లో ఉత్సవవిగ్రహాల ఊరేగింపులు నిర్వహించారు. మండలంలోని పోట్లమర్రి గ్రామంలోని శ్రీసీతారామానేయ స్వామి దేవాలయం వద్ద ఉట్లపరుషను గ్రామపెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున 3 గంటల నుంచే పంచామృత అభిషేకంతో పాటు వివిధ పూజాకార్య క్రమాలను నిర్వహించిన్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొమందూరు మారుతి ప్రసాద్ తెలిపారు. ఆకుపూజ అనంతరం గ్రామంలోని బోయ వాల్మీకులు ఉట్లమాను ఎక్కడం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం సీతారామ,లక్ష్మణ ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు, గ్రామోత్సవం తదితర కార్య క్రమాలు నిర్వహించారు. సోమవారం పోట్లమర్రి గ్రామంలో వనభోజనాలకు, మంగళవారం నల్లలమ్మకు బోనాలు, గ్రామస్తులు నిర్వహించనున్నారు.

ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి,ఏప్రిల్, 06, ప్రభాతవార్త

మండల, కేంద్రమైన చెన్నేకొత్తపల్లి యందు, ఆదివారం, భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, మండల కేంద్రంలోని పార్టీ సీనియర్ నాయకుడు జిలకర ఆంజనేయులు ఇంటిదగ్గర,పార్టీ మండల అధ్యక్షులు శివ మూర్తి జెండా ఎగురవేశారు,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శివ మూర్తి మాట్లాడుతూ ఏప్రిల్ ఆరో తేదీ శ్రీరామలోని ఆరో తేదీనే కలిసి రావటం పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం ఆనందదాయకమన్నారు పార్టీని బలోపేతం చేయడానికి తాను పార్టీ కార్యకర్తలతో కలిసి గట్టిగా కృషి చేస్తామన్నారు ప్రజల కోసం మంచి చేయడానికి తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామన్నారు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎంతో ముందుకు వెళుతుందని ఆర్టికల్ 370 రద్దు తలకు రద్దు పక్ బోర్డ్ సవరణ రాయితీతో రైతులకు ఎరువులు సోలార్ ప్లేట్లుదేశ ప్రజలకు ఉచితంగా బియ్యము పంపిణీ చేయడం 70 సంవత్సరాలు వయసు నిండిన వారికి ఆయుష్మాన్ భారత్ ఐదు లక్షల ఉచిత వైద్యబీమా వంటి సంక్షేమ పథకాలను భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టి అమలు చేస్తోందని అన్నారు అనంతరం కార్యక్రమానికి హాజరైన వారికి మిఠాయిలు పంచుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ ఆఫీస్ సీనియర్ నాయకుడు జిలకర ఆంజనేయులు పగిడి రెడ్డి శ్రీనివాసులు రెడ్డితో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

బుక్కపట్నం ఏప్రిల్ 5 ప్రభాతవార్త

బుక్కపట్నం జరిగిన శ్రీరామ నవమి వేడుకలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్త చెరువు రామాలయం లో ,చెరువు గట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో , తేరు రథోత్సవానికి ,బుక్కపట్నం లో సీతా రాముని కళ్యాణానికి మాజీ మంత్రి హాజరయ్యారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన మాజీ మంత్రి కి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పుట్టపర్తి నియోజవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు మాట్లాడుతూ,ఆనాడు శ్రీరాముని పాలనే నేటికీ ప్రపంచానికి ఆదర్శం అన్నారు. ఈనాడు ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో శ్రీరాముని పాలన స్ఫూర్తితో సుపరిపాలన సాగుతోందని పేర్కొన్నారు. శ్రీరాముని పాలన ప్రపంచానికి ఆదర్శ పాలనగా నిలుస్తుందని అన్నారు. భర్త శ్రీరాముడికి భార్యగా ,గృహిణిగా,పిల్లలకు మాతృమూర్తిగా , సీతదేవి ఏ విధంగా ఉండాలో సమాజానికి ఆదర్శ మహిళగా నిలిచారు. సమాజంలో అన్నదమ్ములుగా రామ్ లక్ష్మణ్, భరత శత్రుఘ్నులు లు ఎలా ఉంటారో చక్కటి ఉదాహరణ గా నిలుస్తారనికొనియాడారు. రాముడికి మంచి స్నేహితుడిగా ,నమ్మిన బంటు,విశ్వాసపాత్రుడిగా ఆంజనేయుడు ఒక గొప్ప వ్యక్తిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆనాటి తారక రాముడి పాలనే శ్రీరామ రాజ్యంగా సాగిందని, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన అదే స్ఫూర్తితో సాగిస్తున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్త చెరువు, బుక్క పట్నం మండల టీడీపీ కన్వీనర్లు శ్రీనివాసులు ,రామకృష్ణ ,సాలెక్కగారి శ్రీనివాసులు,శివ ,నాగేంద్ర ,భాస్కర్ ,భాషా, చింతా మల్లి రెడ్డి, గంగాధర్ , బాలు, సుబ్బారెడ్డి ,వంశీ సయ్యద్ అహ్మద్,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

సీతా రాముల విగ్రహాలను గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్తున్న గ్రామ ప్రజలు

కళ్యాణదుర్గం రూరల్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామంలో శ్రీ సీతారామ కళ్యాణోత్సవము మొట్ట మొదటిసారిగా గ్రామ పెద్దలు ప్రజల సమక్షమములో సీతారామ కళ్యాణము ఆదివారం రోజున బ్రహ్మాండంగా జరిగింది. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సీతారాముని కళ్యాణోత్సవం అనంతరం బోరంపల్లి గ్రామంలోని సాయంత్రం పుర విధాల గుండా తప్పెట్ల మేలాలతో సీతా రామ లక్ష్మణ విగ్రహాలను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఏ రంగారెడ్డి యు రామాంజనేయులు బోయ మారె ప్పసి వెంకటేశులు ఉప సర్పంచ్ మల్లికార్జున తి గంగిరెడ్డి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పోటీలో పాల్గొనే క్రీడాకారులతో అతిథులు

బత్తలపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ఏ డి సి ఏ ఆధ్వర్యంలో జరిగే ఎఫ్ వి ఎఫ్ బి పి యల్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ప్రారంభమైంది. ఆదివారం స్థానిక ఆర్డిటి క్రీడ మైదానంలో ఆర్డిటి ఆర్ డి ప్రమీల, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయకుమార్, ధర్మవరం బత్తలపల్లి సిఐలు నాగేంద్ర, ప్రభాకర్లు హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడ పోటీలు క్రీడా స్ఫూర్తిని నిలబెడతాయన్నారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు ఉత్తమ క్రీడను ఆడటం అలవాటు చేసుకోవాలన్నారు. క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడలలో పోటీ తత్వం ఉండాలే కాని, శత్రుత్వం పెంచుకోకూడదన్నారు. ఫ్రెండ్లీ వాతావరణం లో పోటీలు జరగాలన్నారు. ఈ పోటీలు ఈనెల 6వ తేదీన ప్రారంభమై ఏప్రిల్ 13వ తేదీ ఆదివారం బత్తలపల్లి ఆర్ డి టి మైదానంలో లో ముగుస్తాయన్నారు. ఈ పోటీలలో పాల్గొనే జట్లు టీమ్ అన్నీ, టీమ్ మాంచో, టీమ్ విష, టీమ్ విన్సెంట్, ఎం వి ఎం ఆర్ డి టి టీంలు పాల్గొంటాయన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోయపాటి అప్పస్వామి, క్రికెట్ కోచ్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

చెన్నేకొత్తపల్లి, ఏప్రిల్, 06 ప్రభాతవార్త

సీతారాములకు కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీరామ సందర్భంగా మండల కేంద్రమైన చెన్నె కొత్తపల్లి రామాలయం నందు సీతారాముల కళ్యాణం ఆదివారం,అత్యంత వైభవంగా సాగింది, శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకొని స్వామివారికి అర్చకులు పంచామృతం అభిషేకం నిర్వహించి, ప్రత్యేకంగా వివిధ రకాల పూలతో అలంకరించారు, వేదమంత్రాలు సాక్షిగా జరిగిన ఈ కళ్యాణాన్ని గ్రామంలోని వందలాదిమంది భక్తులు వీక్షించారు, స్వామివారిని భక్తులు భుజాలపై మోస్తూ శ్రీరామ నామ జపం చేస్తూ ఆలయం ప్రదక్షణ నిర్వహించారు, ప్రధానంగా సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలను రథంపై ఉంచి ఊరేగింపు చేశారు అదేవిధంగా నేమద్దల మేడాపురం పైలబోయినపల్లి తదితర గ్రామాలలో సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కొత్తచెరువు ఏప్రిల్ 07 ప్రభాతవార్త

బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న బిజెపి నాయకులు కార్యకర్తలు

కొత్తచెరువు మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదివారం బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు బిజెపి పార్టీ జెండాలో ఆవిష్కరించారు ముందుగా ప్రతి ఒక్కరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వరంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమం పథకాలు ద్వారా ప్రజలుకి లబ్ధి చేకూరుతుందన్నారు బిజెపిని ఆదరించి అఖండ విజయాలు అందిస్తున్న దేశ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు రెండు సీట్లతో ప్రస్థానం ప్రారంభించిన బిజెపి ఇప్పుడు దేశంలోనే కాదు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించింద న్నారు సైద్ధాంతిక నిబంధనలతో పనిచేసే కార్యకర్తలే పార్టీకి మూల మన్నారు పుట్టపర్తి నియోజకవర్గం లో బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తామని నాయకులు కార్యకర్తలు తెలిపారు ఈ కార్యక్రమంలో గంగాధర్ నాయుడు శేషాద్రి నాయుడు సుదర

పాఠశాల విద్యలో 117 రద్దుకు సంబంధించిన అసంబద్ధమైన సంస్కరణలపై ఉద్యమిద్దాం

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం - ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక ఉపాధ్యాయ భవన్ ఆదివారం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ ఆహ్వానంతో ప్రారంభమైనది. ఈ సమావేశ ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీ తదితరులు మాట్లాడుతూ సంఘ పక్షాన ఫ్యాప్టో చైర్మన్ గా ఎన్నికైన జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ గారికి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఏప్రిల్ 2న జరిగిన ఫ్యాప్టో నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఫెడరేషన్ మిత్రులు పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.మండల నాయకులు మండలంలోని ఉపాధ్యాయ సమ స్యలపై చురుకుగా పని చేయవలెనని, ఉపాధ్యాయ సమస్యలు ఎప్పటికప్పుడు జిల్లా నాయకత్వం దృష్టికి తెచ్చి సమస్యలు పరిష్కరించుకొనుటలో కృషి చేయవలెనని, జిల్లా నాయకత్వం పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమంలోనూ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలెనని,జిల్లా నాయకత్వం సమస్యల పట్ల ప్రతిస్పం దించే ప్రతి విష యాన్ని సామాన్య కార్యకర్త వరకు తీసుకువెళ్లే బాధ్యత మండల నాయ కులుగా మీపై ఉందని ఆ విధంగా పనిచేయాలని తెలియజే శారు. అలాగే జిల్లా, రాష్ట్ర నాయకులకు ఫెడరేషన్ కార్యకలాపాలకు సంబం ధించిన పని విభజన చేయడం జరిగింది మరియు ఈ కార్యవర్గంలో ఉపాధ్యాయ, విద్యారంగానికి సంబంధించిన కొన్ని సమస్యల పట్ల తీర్మానాలను చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కమిటీ సభ్యులు వజీర్ భాష,అశోక్ నాయక్, కమిటీ సభ్యులు నరసింహులు, రమేష్ రెడ్డి, సూరి నాగిరెడ్డి వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారాయణ నాయక్, హుస్సేన్ ఖాన్, ఆదినారాయణ, ఫక్రుద్దీన్, హుస్సేన్ పీరా, వెంకటేశ్వర రెడ్డి,రహం తుల్లా, నారాయణరెడ్డి,గుఱ్ఱప్ప తదితర ఫెడరేషన్ మిత్రులు పాల్గొన్నారు.

మాజీ సీఎం జిల్లా పర్యటనను అడ్డుకుంటాం : ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు వైసిపి అధినేత మాజీ సీఎం గారికి మద్దతు ఇవ్వాలని , పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ పదే పదే చెప్తున్న, ఏపీ మాజీ ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ బిల్లు పై మరియు మాదిగల పట్ల నిర్లక్ష్యయ ధోరణి స్పష్టంగా కనపడుతున్నందున, మాజీ ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ బిల్లు కు మీడియా ముందు మద్దతు ప్రకటించిన తరువాత ఉమ్మడి అనంతపురం జిల్లా కు రావాలని ,లేనిచో జిల్లాలో ఏ మూల దిగిన తప్పకుండా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి శ్రేణులు అడ్డుకొని జాతీ లక్ష్యాన్ని, ఆత్మగౌరవాన్ని, మాదిగ అమరవీరుల ఆశ యాలను నెరవేర్చుకునేందుకు ఎంతటి కష్టానికి అయిన సిద్ధపడతామని ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత బిసిఆర్ దాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల శ్రేణులు పోలీస లకు బెదరకుండా ,భయపడకుండాన్యాయమైన అంశాన్ని అన్న పదే పదే అడుగుతుంటే పట్టించుకోకుండా ప్రవర్తిస్తున్నారు. అదే విధంగా ఎమ్మార్పీఎస్ జెండాలు కట్టెకు కట్టుకొని రావద్దని, కట్టే లేకుండా జెండాలు చేతులతో పట్టుకుని మాజీ సీఎం హెలికాప్టర్ దగ్గర ఉండేటట్లు చూసుకొని , వచ్చిన వెంటనే " మాజీ సీఎం డౌన్ డౌన్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిందాబాద్, శాసన మండలి లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు మద్దతివ్వాలి మరియు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి" అనే నినాదాలతో ముందుకెళ్ళిన ప్పుడు పోలీస్‌లు కొట్టినా భయపడవద్దు, అందరము కలిసి అడ్డుకుందామన్నారు.

మొక్కలు నాటుదాం - ప్రకృతి పరిరక్షిద్దాం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల (ఆటోనామస్) ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంప్ యొక్క 5వ రోజు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ క్యాంపు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం. విష్ణుప్రియ గారి నేతృత్వంలో రూపొందించబడింది. క్యాంపులో భాగంగా ఆదివారం కురుకుంట గ్రామంలో ఖిఖిమొక్కలు నాటుదాం - ప్రకృతి పరిరక్షిద్దాంఖిఖి అనే థీమ్ ఆధారంగా విద్యార్థులు భారీగా ర్యాలీ నిర్వహిం చారు. మొక్కలు నాటి వాటిని కాపాడుదాం అనే సందేశంతో గ్రామ ప్రజల్లో మొక్కల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ర్యాలీ అనంతరం, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గ్రామంలోని ప్రజల ఇళ్ల వద్ద సుమారు 50 మొక్కలను నాటి, ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి,"ఈ మొక్కలను సంరక్షిస్తాము - ప్రకృతిని పరిరక్షిస్తాము" అనే శపథాన్ని తీసుకున్నారు. కెమిస్ట్రీ, జియాలజీ, జూలోజి, బొటనీ, ఎకనామిక్స్, బయో టెక్నాలజీ మరియు కామర్స్ విభాగాల విద్యార్థులు క్యాంపులో చురుకుగా పాల్గొని, గ్రామ ప్రజల్లో మొక్కల సంరక్షణ అవసరం, పర్యావరణ అనుకూల జీవ నశైలిపై చైతన్యాన్ని పెంపొందించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్తుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, భవిష్యత్ తరాలకు హరితవాతావరణం అందించే బాధ్య తపై స్పష్టమైన అవగా హన ఏర్పడిందని నిర్వాహకు లు పేరొ 2న్నారు. విద్యా ర్థుల సేవాభావం మరియు సమా జంలో మార్పు తేవాలన్న తపన అందరినీ ఆకట్టుకుంది.

మొక్కలు నాటుతున్న దృశ్యం

నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం ఉదయం 9 నుండి 1 గంట వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందచేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

శ్రీ వరదఆంజనేయస్వామి దేవాలయము నందు విశిష్ట పూజలు

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

శ్రీరామనవమి సందర్భంగా కోర్టు రోడ్ శ్రీ వరద ఆంజనేయస్వామి దేవయాలయము నందు స్వామి వారికి విశిష్ట పూజలు మరియు దేవాలయం ఆవరణము లొ సీతా రామ కళ్యాణం మరియు సాయంత్రం చిన్న అమ్మాయిలతో సంస్కర్త కార్యక్రమం లొ భాగంగా కూచిపూడి నృత్యం, భారత్నాత్యం కోలోటా ఆలయ కమిటీ సీక్రెటరీ మాదినేని నాగేశం నాయుడు ప్రేస్డెంట్ టీ శశి కాంత్ రెడ్డి మరియు ఆలయ కమిటీ మెంబెర్స్ ఆధ్వర్యంలో జరపడం జరిగినది

పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

.ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

శింగనమల ఏప్రిల్ 6 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడు కలు మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలం కేంద్రంలోని రామస్వామి దేవాలయం వద్ద బిజెపి మండల అధ్య క్షుడు బొమ్మన ఓబిరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం అభి వృద్ధి పథంలో ముందుకు వెళుతుంద న్నా రు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల ద్వారా యావత్ ప్రజానీకానికి లబ్ధి చేకూరుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఉపాధ్య క్షుడు అంజన్ రెడ్డి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జెండాను ఆవిష్కరిస్తున్న బిజెపి నేతలు

చాముండేశ్వరి కుటుంబానికి ఆర్థిక సహాయం

శింగనమల ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మండలం పరిధిలోని గురుగుంట్ల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన చాముండేశ్వరి కుటుంబానికి నాగులగుడ్డం వైయస్ఆర్సీపీ నాయకుడు దాస రి వెంకటరమణ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆదివారం చాముండేశ్వరి మృతి చెందిన విషయం తెలుసుకున్న నాగుల గుడ్డం వెంకటరమణ గురుగుంట్ల గ్రామానికి వెళ్లి ఆమె పార్తివదేహంకు పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం వెంకటరమణ మాట్లాడుతూ మృతి చెందిన చాముండేశ్వరి కుటుంబానికి భవిష్యత్తులో అన్ని విధాలు గా అండగా ఉంటానని అన్నారు. ఎటువంటి అవసరమున్న తను ముందుండి ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు .

చాముండేశ్వరి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న దాసరి వెంకటరమణ

వైసీపీ నుండి బిజెపిలో చేరిక

బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రానికి చెందిన వైసిపి నాయకులు. మానేరి మనోహర్. రమేష్ వారి మిత్ర బృందం. ఆదివారం వైసీపీ నుండి బిజెపి పార్టీలోకి బుక్కరా యసముద్రం బిజెపి మండల అధ్యక్షులు భూమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. అక్కులప్ప. నరసింహ. బొమ్మక దినేష్ రెడ్డి వారి ఆధ్వర్యంలో బిజెపి అనంతపురం జిల్లా బీసీ జాయింట్ జనరల్ సెక్రెటరీ. రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్. తెలంగాణ రాష్ట్రం మెదక్ జిల్లా బిజెపి ఎంపీ రఘునందన్ రావు,బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు అనుచితులై పార్టీలోకి చేరామన్నారు.ఈ కార్యక్రమానికి బుక్కరాయ సముద్రం మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైసీపీ నుండి బిజెపి లో చేరిన మానేరి మనోహర్ వారి మిత్రబృందం

కల్లూరులో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

గార్లదిన్నె ఏప్రిల్ 04ప్రభాతవార్త : శ్రీరామనవమి సందర్భంగా గార్లదిన్నె మండల కేంద్రంలోని కల్లూరు అగ్రహారం ఆంజనేయస్వామి దేవాలయం నందు సీతారాముల కళ్యాణం ఆదివారం అత్యంత వైభవంగా సాగింది.. శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకొని స్వామివారికి అర్చకులు పంచా మృతం అభిషేకం నిర్వహించి, ప్రత్యేకం గా వివిధ రకాల పూలతో అలంకరించారు. .వేదమంత్రాల సాక్షిగా జరిగిన ఈ కళ్యాణాన్ని గ్రామంలోని వందలాది మంది భక్తులు వీక్షించారు..స్వామివారిని భక్తులు భుజాలపై మోస్తూ శ్రీరామ నామ జపం చేస్తూ ఆలయం ప్రదక్షణ నిర్వహించారు..అనంతరం యువకులకు గ్రామీణ క్రీడా పోటీలు నిర్వహి ంచారు.. ఇసుక మూట 151కేజీలు, గుండు పైకి ఎత్తే పోటీలు, కర్రసాము పోటీలు, ఇరుసు ఎత్తే పోటీలు,బరువు పైకి ఎత్తే పోటీలు, సంద వంటి గ్రామీణ పోటీలు నిర్వహించారు.. అన్నీ పోటీలలో గెలుపొందిన మొదటి, రెండవ వారికి నగదు బహుమతులు అంద జేశారు..సాయంత్రం ప్రధానంగా సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలను రథంపై ఉంచి ఊరేగింపు చేశారు..

గ్రామీణ క్రీడాలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా వైభవంగా శ్రీరామనవమి వేడుకలు


సీతారావులను ఊరేగిస్తున్న దృశ్యం

బైక్ ర్యాలీ చేస్తున్న దృశ్యం.

శింగనమల ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యువకులు బైక్ ర్యాలీలు. ఊరే గింపులు నిర్వహించారు. శోధన పల్లి గ్రామంలో సీతారాములను పల్లకి లో ఊరేగించారు. గ్రామాల్లో శ్రీరాముని ఆలయాలు మరియు ఆంజనేయస్వామి ఆలయాలను ప్రత్యేక అలంకరణతో ముస్తాబు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు పానకాలు. ప్రసాదాలు అందజేశారు. ఉద యం మండల కేంద్రంలో యువత పెద్ద ఎత్తున గ్రామంలోని పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీరాముని చిత్రపటాన్ని గ్రామాల్లో ఊరేగిస్తూ భజనలు చేసుకుంటూ గ్రామోత్సవాలు నిర్వహించారు.

రెవెన్యూ కాలనీ లో శ్రీరామనవమి వేడుకలు

శ్రీరామనవమి వేడుకలు దృశ్యం

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 6, ప్రభాత వార్త బ్యూరో

శ్రీరామనవమి పండుగలో భాగంగా శ్రీ రామాలయం రెవె న్యూ కాలనీ నందు ఉదయ ము సీతారామ కళ్యాణము అద్భుత ంగా నిర్వహించడం జరిగింది. సాయంత్రము నగర లోనీ పురవీ థులందు శ్రీరామ సహితు కంగా ఊరేగింపు భాగంగా జైశ్రీరామ్ జై శ్రీరామ అంటూ నినాదాలతో పుర వీధులగుండా ఈ ఊరేగింపు జరిగింది. ఇందులో కమిటీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి కృష్ణమూర్తి, సభ్యులు సోమ సుందరం , బాల రంగయ్య,మహిళా బృందం శ్రీమతి రాజేశ్వరి , రేణుక మొదలగు వారు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన విహెచ్పిఎస్ నాయకుడు పెద్దన్నకు ఘన సన్మానం

కూడేరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, వికలాంగుల హక్కుల పోరాట సమితి యొక్క దళిత సంఘాలలో సంయుక్తంగా పనిచేసిన ముద్దలాపురం గ్రామానికి చెందిన ఓ పెద్దన్నకు తమిళనాడు ఆసియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ తరపున గౌరవ డాక్టరేట్ ఇచ్చిన సందర్భంగా కూడేరు మండల కేంద్రంలోని స్థానిక భగవతి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం రోజున పెద్దన్నకు ఘనంగా సన్మాన కార్యక్రమ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పెద్దన్న వికలాంగుడు అయినప్పటికీ సకలాంగులతో సమాన ంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంతో ఓర్పుతో నేర్పుతో పనిచేసేవాడని వక్తలు కొనియాడారు.వికలాంగుడైన పెద్దన్న గత 30 సంవత్సరాల కాలం నుండి ప్రజల సంక్షేమమే ప్రజాసేవే తన ఊపిరిగా భావించి ఎన్నో అష్ట కష్టాలను ఓర్పుకుని ప్రజల సంక్షేమం కొరకు వికలాంగుల హక్కుల సాధన కొరకు, విద్యార్థుల కొరకు,మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి వికలాంగులు సమాజంలో గౌరవింపబడే విధంగా ఎన్నో పోరాటాలు చేసిన వికలాంగుడు పెద్దన్నను తమిళనాడు ఆసియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు గుర్తించి ఆయన సేవలను సమాజానికి మరింత తెలిపే విధంగా మరింత పనిచేసే విధంగా డాక్టరేట్ ప్రధానం చేయడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు,గతంలో కూడ పెద్దన్న ఎన్నో అవార్డులు పొందారని వికలాంగుడైన సమాజ సేవలో ప్రజల కోసం పనిచేసే వ్యక్తిగా నిలబడడం చాలా సంతోషకరమైన విషయం అని సంతోషాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్నో అవార్డులు డాక్టరెట్లు పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు.ఈసన్మాన కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలితమ్మ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, విహెచ్పిస్ మండల అధ్యక్షులు చోళసముద్రము శ్రీరాములు, ఎంఎస్పి ఎంఆర్పిఎస్ నాయకులు సూర్యనారాయణ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, ఎస్సీ ఎస్టీ ప్రజాసామ్యక మండల అధ్యక్షులు కమ్మూరు వన్నూరప్ప, ఉపాధ్యక్షులు ముద్దలాపురం జన్నె ఆంజనేయులు, జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదినారాయణ,గోవిందు, కలగళ్ల ముత్యాలు, పరమేష్ వైసీపీ నాయకులు ఎంపీటీసీ భర్త తోపుదుర్తి రామాంజనేయులు, లక్ష్మి నరసప్ప, దేవరాజ్,ప్రజా సంఘాల నాయకులు అరవకూరు రమణ,పోలా మహేష్, బీజేపీ నాయకులు ఎర్రిస్వామి పాత్రికేయులు ఎం ఎర్రిస్వామి, సూరిబాబు, ఆదినారాయణ, ఈశ్వర్, బొగ్గ ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు....

డాక్టరేట్ పొందిన విహెచ్పిఎస్ నాయకుడు పెద్దన్నను సన్మానిస్తున్న దృశ్యం

దేవుని కృపతో అందరూ క్షేమంగా ఉండాలి

- ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు

-ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం

పామిడి, ఏప్రిల్ 06 ప్రభాతవార్త

దేవని కృపతో అందరూ క్షేమంగా ఉండాలని ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు ఆకాంక్షించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురష్కరించుకుఉని స్థానిక పామిడమ్మవీధిలో వెలసిన రామాలయం నందు ఆదివారం ఆలయ ధర్మకర్త, విగ్రహదాత పామిడి వీరాంజనేయులు కవిత దంపతుల చేతులమీదుగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పామిడి వీరాంజనేయులు మాట్లాడుతూ సంపాదించిన దానిలో కొంత సామానికసేవ, నిరుపేదలను అదుకోవటం, ఆద్యాత్మికతకు వినియోగిస్తే మానవ జన్మకు సార్థకం ఏర్పడుతుందని తద్వార కృప మనపై ఉంటుందన్నారు. మనిషిని మనిషిగా గుర్తించి ఆపదలో ఆదుకున్నప్పుడే నిజమైన సేవకుడిగా గుర్తింపును సాధిస్తామని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి ఎళ్ళవేళలా తోడ్పాటును అందిస్తామని తెలియజేస్తూ శ్రీ సీతారాముల ఆశీస్సులతో వైసీపీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, గుంతకల్లు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని, వరుణ దేవుడు కరుని ంచి సకాలంలో వర్షాలను కురిపించి రైతులు సాగుచేస్తున్న పంటల్లో మంచి దిగుబడులు సాధించి వారి జీవితాల్లో వెలుగు నింపాలని వేడుకున్నట్లు పామిడి ఆయన వెల్లడి ంచారు. ఈకార్యక్రమంలో మానుకిం ద లిఖిత, మాను కింద రామాంజనేయులు, అంజి, నాగరాజు, ఓబుల ప్ప, సురేష్, దొడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

.శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో పామిడి వీరాంజనేయులు దంపతులు

యల్లనూరులో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

యల్లనూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోటవీధిలో వున్న రామాలయంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే శ్రీరామునికి అభిషేకాలు నిర్వహించి అనంతరం అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. సాయంత్రం హనుమద్ వాహనంపై శ్రీసీతారామలక్ష్మణుల ఉత్సవ విగ్రహాలను అలంకరించి మేళతాళాల నడుమ కోటవీధి, మెయిన్‌బజార్‌లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో పానకం, పందేరం భక్తులకు పంపిణీ చేశారు.



ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పి.వి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి జండా ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ జంగంరెడ్డి అంకాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6వతేదీ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు. పార్టీ 2 ఎంపి సీట్లతో ప్రారంభమై నేడు 15 రాష్ట్రాల్లో అధికారంలో వుండడంతో పాటు మరొక ఆరు రాష్ట్రాల్లో పొత్తులో వుందన్నారు. ఇందులో భాగంగా దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కోట్లలాది మంది కార్యకర్తల నిబద్ధత, జాతీయభావం కారణంగా పార్టీకోసం తమ జీవితాలను త్యాగం చేసిన నాయకులు, కార్యకర్తలను మరొక్కసారి స్మరించుకుంటూ కార్యకర్తలందరికీ వారు బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్స వ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సింగరి లక్ష్మినారాయణ, నియోజకవర్గ కన్వీనర్ రంగనాథరెడ్డి, సింగరి శ్రీరంగయ్య, నరసింహారెడ్డి, రాధాకృష్ణయ్య, పట్టణ అధ్యక్షుడు కృష్ణమోహన్, మాజీ అధ్యక్షుడు మైదుకూరు ఆంజనేయులు, రూరల్ అధ్యక్షుడు శేషానందరెడ్డి, రాష్ట్ర రజక కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, గంగాధర్‌యాదవ్, నారాయణస్వామి, శేషఫణి, చెన్నారంగనాయకులు, బాల కంబగిరి, ముచ్చుకోట శివయ్య, అమరవాణి, భీమలింగేశ్వర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఎస్.తేజ, ఆనందరావు, సూర్యనారాయణ, నందగోపాల్, వేణుగోపాల్, గంగయ్య, పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

కిరణ్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు

బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ అన్నెరి కదిరప్ప తనయుడు టిడిపి యువ నాయకుడు కిరణ్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయ కులు పసుపుల శ్రీరామ్ రెడ్డి, ఓబుళపతి, బుల్లె నారాయణస్వామి, బండి బాలు, డీలర్ రాజి, తోపాటు పలువురు టిడిపి నాయకులు, కార్య కర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

టిడిపి నాయకుని పరామర్శించిన రామలింగారెడ్డి : బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని టిడిపి సీనియర్ నాయకుడు పొడరాల రవీంద్ర ఆరోగ్యం బాగాలేక విశ్రాంతి తీసుకుంటున్న రవీంద్రను టిడిపి

రవీంద్రను పరామర్శించిన టిడిపి నాయకులు

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 6 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సీనియర్ టిడిపి నాయకుడు పొడరాల్ల రవీంద్ర ఆరోగ్యం సరిగా లేక ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న రవీంద్రను టిడిపి ద్వి సభ్య కమిటీ సభ్యులు ముడిమడుగు కేశవరెడ్డి, ఆలం నరస నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్ప గారి రామలింగారెడ్డి, బుక్కరాయసముద్రం టిడిపి మండల కన్వీనర్ అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ ఎస్ నారాయ ణస్వామి, లక్ష్మీనారాయణ, మల్లేష్, కేసన్న, వెంకటేష్ తోపాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.

రవీంద్రను పరామర్శిస్తున్న దృశ్యం

ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణలో హత్య

అనంతపురం కలెక్టరేట్ ఏప్ర

కన్నులపండువగా శ్రీసీతారాముల కళ్యాణం
- హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ దంపతులు

శ్రీసీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న కలెక్టర్ దంపతులు

కలెక్టర్ దంపతులను సన్మానించిన దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

శ్రీరామనవమి సందర్భంగా అనంతపురం రెవెన్యూ సొసైటీ, రెవెన్యూ అసోసియేషన్, రెవెన్యూ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరం లోని కృష్ణ కళామందిర్‌లో వున్న శ్రీసీతారాముల దేవాలయంలో ఆదివారం శ్రీసీతారాముల కళ్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ దంపతులు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ దంపతుల చేతుల మీదుగా శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరికుమార్, అనం తపురం రెవెన్యూ సొసైటీ, రెవెన్యూ అసోసియేషన్, రెవెన్యూ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు కుల్లాయప్ప, గౌని సంజీవరెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, దివాకర్, భరత్, సంజీవరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్‌పి పి.జగదీష్

పూజల్లో పాల్గొన్న జిల్లా ఎస్‌పి జగదీష్

హాజరైన వారికి భోజనం వడ్డిస్తున్న ఎస్‌పి జగదీష్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లోని శ్రీకోదండ రామాలయంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా ఎస్‌పి పి.జగదీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్వామివార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. జిల్లా ఎస్‌పి ఆధ్వర్యంలో ఏ.ఆర్ డిఎస్‌పి నీలకంఠేశ్వరరెడ్డి దంపతులు శ్రీసీతారాముల వారికి కళ్యాణం జరిపించారు. జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ప్రశాంతంగా జీవించాలని ఎస్‌పి శ్రీసీతారా ములను వేడుకున్నారు. శ్రీసీతారాముల కళ్యాణం అనంతరం జిల్లా ఎస్‌పి చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ డిఎస్‌పి వెంకటేశులు, సిఐలు ధరణికిషోర్, హేమంత్‌కుమార్, శేఖర్, జయపాల్‌రెడ్డి, ఆర్‌ఐలు మధు, జిల్లా పోలీసు కార్యాలయం ఏఒ రవిరాంనాయక్, సూపరింటెండెంట్ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సూర్య కుమార్, లక్ష్మి నారాయణ, ఆనంద్, సరోజ, శ్రీకోదండ రామాలయం కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్, నాగరాజు, లింగమయ్య, పలువురు ఆర్‌ఎస్‌ఐలు, రిటైర్డ్ పోలీసు అధికారులు, పోలీసు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కమణీయం సీతారాముల కళ్యాణం!!
- వివిధ ఆలయాల్లో వైభవంగా జగదపిరాముడి కళ్యాణోత్సవాలు - శ్రీరామనవమి సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు - వేలాది మంది భక్తులకు కొనసాగిన అన్నదాన కార్యక్రమాలు

పార్కు ఆంజినేయస్వామి ఆలయంలో

ప్రత్యేకాలంకరణలో అభయాంజినేయస్వామి

ఇందిరానగర్ ఆంజినేయస్వామి ఆలయంలో

బూదగవి గ్రామంలోని అభయాంజినేయస్వామి ఆలయంలో

ఉరవకొండ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం చైత్ర శుద్ధ శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని శ్రీరామ, ఆంజినేయస్వామివార్ల దేవాలయాల్లో సీతారాముల కళ్యాణోత్సవాలు అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరిగాయి. పట్టణంలోని 11వ వార్డు పాత బళ్లారి రోడ్డులోగల పార్కు అభయాంజినేయస్వామి ఆలయంలో అర్చకులు ఆకుల రమేష్‌స్వామి, యస్.అనంతయ్యస్వామిల ఆధ్వర్యంలో ఉదయం రామాంజినేయస్వామి, శాంతి హోమాలు, యజ్ఞం, అనంతరం అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. మధ్యాన్నం వందలాది మంది భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగగా సాయంత్రం రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మెన్ వేల్పుల శ్రీనివాసులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరానగర్ కాలనీలో... స్థానిక ఇందిరానగర్ 2వ రోడ్డులోని వీరాంజినేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం సీతారామ హోమం, మధ్యాన్నం అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. ఆలయ అర్చకులు ఏ.వి. రమణ కుమార్ బృందం ఆధ్వర్యంలో జరిగిన కళ్యాణ మహోత్సవానికి పెళ్లికుమార్తె సీతమ్మ అమ్మవారి తరపున హెడ్ కానిస్టేబుల్ బాలు దంపతులు, పెళ్లి కొడుకు శ్రీరామచంద్రమూర్తి తరపున హనుమంతు దంపతులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించారు. సీతారామ ఆంజినేయస్వామి మూలవిరాట్‌లకు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.

బూదగవి గ్రామంలో... మండల పరిధిలోని బూదగవి గ్రామంలోగల అభయాంజినేయస్వామి ఆలయంలో ఈనెల 3వ తేదీ నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రాతఃకాల పూజ, సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి హోమం అనంతరం సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆలయ అర్చకులు లక్ష్మికాంతరావు స్వామి బృందం ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ మేళతాళాలు మంగళ వాయిద్యాల మధ్య వైభవంగా జరిగింది. మధ్యాన్నం వందలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేటి సాయంత్రం అభయాంజినేయస్వామి రథోత్సవం వైభవంగా జరుగనుంది.

.మన సంస్కృతి మన పండుగలే..!!రైతులు దేశానికి వరం
రైతు కష్టిస్తేనే అందరికీ ఆహారం - కరావులపల్లి తండా వద్ద నవమి వేడుకలు - శంకర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఎడ్లబండ్ల పోటీలు - పవిత్ర శ్రీరామ నవమి ఊరూర ఘనంగా జరపడం హర్షణీయం - రైతులు దేశానికి వరం..వాళ్ళు కష్టించి పనిచేస్తేనే అందరికీ ఆహారం ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం - త్వరలో తల్లికి వందనం ఇస్తున్నాం - పి 4 విధానంతో ఆర్థికంగా సమసమాజం సాధ్యం - గత ప్రభుత్వం రైతులకు.మహిళలకు ప్రయోజనాలు దెబ్బతీసింది. - ముఖ్యమంత్రి సుదీర్ఘ అనుభవంతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు - శ్రీ రామనవమి వేడుకల్లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

మాట్లాడుతున్న మంత్రి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి.

గజ మాలతో మంత్రితోఎ ాటు మాజీ ఎమ్మెల్యేను సన్మానిస్తు న్న దృశ్యం.

మాట్లాడుతున్న ఆలయ చైర్మన్ శంకర్ లాల్ నాయక్.

పెనుకొండ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు ఎంతో గొప్పవి..ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయి.ఇలాంటి ఘనమైన సంస్కృతి, సంప్రదాయాలను మన రైతులు ఆదరించి... ఆచరించడం పండుగ రోజు పొట్టేళ్ల పోటీలు, ఎడ్ల పోటీలు, ఎడ్ల బండ్ల పోటోలు లాంటి కార్యక్రమాలు నిర్వహించి వేడుకలు చేసుకోవడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని రాష్ట్ర వెనుకబడిన సంక్షేమ శాఖ, జౌళి, చేనేత శాఖ మంత్రి సవిత అన్నారు.ఆమె ఆదివారం జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యధావిధిగా గత ప్రభుత్వ వైఫల్యాలను గుర్తుచేశారు.గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచిందని, మోటార్లకు మీటర్లు అమర్చారని, బస్సు ఛార్జీలు పెంచారని ఆరోపించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టాక, రాష్ట్రం వేగంగా అభివృద్ధి బాట పట్టిందన్నారు..ఇచ్చిన మాటకు కట్టుబడి వృద్ధుల, వితంతువుల పింఛన్ నెలకు రూ.4 వేలకు పెంచామని, తల్లికి వందనం పథకం త్వరలో అమలు అవుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. అభివృద్ధిలో భాగంగా పేదలు ధనికులుగా మారడానికి పి 4 పథకాన్ని అమలు లోకి తెచ్చారని అన్నారు. ఈ పథకాలలో దత్తత విధానంలో ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందని భరోసా ఇచ్చారు. మాపై నమ్మకంతో వోట్లు వేసి అధికారం ఇచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని అన్నారు. ఏది ఏమైనా సుస్థిర అభివృద్ధిలో ప్రభుత్వానికి ప్రజలందరూ సహకరించాలని మంత్రి పిలుపునిచ్చారు. శ్రీరామనవమి పండుగల పురస్కరించుకొని ప్రతి ఏడాది నిర్వహించే ఎడ్లబండ్ల పోటీల్లో భాగంగా ఆదివారం జరిగిన పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటు కర్ణాటక ప్రాంత 63 మంది రైతులు సైతం ఈ పోటీల్లో పాల్గొన్నారు. వేడుకలకు హాజరైన నేపథ్యంలో మంత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజేతలు వీళ్లే.... వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పోటీదారుల్లో మొదటి బహుమతి గోరంట్ల మండలం ఖాజాపురం గ్రామానికి చెందిన రైతు కుళ్లాయప్ప దక్కించుకోగా లక్ష ప్రోత్సాహక బహుమతి అందజేశారు.. అలాగే రెండవ బహుమతి ని బుల్లెట్ షావుకారి అనే రైతు దక్కించుకోగా అతనికి రూ, 70 వేలు, మూడో బహుమతిని ఆంధ్ర కడంబ అనే రైతు దక్కించుకోగా అతనికి రూ, 50 వేలు, నాలుగవ బహుమతిగా రూ, 40 వేల ప్రోత్సాహక బహుమతులను మంత్రి సవితమ్మ, ఆలయ చైర్మన్ మరియు కార్యక్రమాల నిర్వాహకులు శంకర్ లాల్ నాయక్ ల చేతులు మీదుగా విజేతలకు అందజేశారు.ఈ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గోరంట్ల సిఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, పెనుగొండ డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, గంపల రమణారెడ్డి, గోరంట్ల జడ్పిటిసి జయరామ్ నాయక్, పెడపల్లి శ్రీనివాస్ నాయక్, మాజీ జెడ్పిటిసి గోపాల్ రెడ్డి, సుబ్బారెడ్డి, బాలకృష్ణ చౌదరి, మండల కన్వీనర్ సోమశేఖర్, పచ్చ అశోక్, రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు

శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథ స్వామి

తాడిపత్రిరూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి ఆలూరుకోనలో విశ్వక్షేనారాధన, వాసుదేవ పుణ్యాహవాచనము, అంకురార్పణ, ధ్వజారోహణము, దీక్షాహోమం, కలశస్థాపన నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులు అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కన్నుల పండుగగా శ్రీరామ నవమి వేడుకలు .
కళ్యాణం కమనీయం వైభోగం .ఆనాడు శ్రీరాముడు రామరాజ్యం తెచ్చాడునేడు చంద్రన్న సారధ్యం లో సుపరిపాలన - బుక్కపట్నం ,కొత్త చెరువు లో శ్రీరామ నవమి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

బుక్కపట్నం రామాలయంలో కల్యా ణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీమంత్రి

కొత్తచెరువు మరవ ఆంజనేయ స్వామి పూ.ల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి.

కొత్త చెరువు: ఏప్రిల్ 6 ప్రభాతవార్త.

శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం పుట్టపర్తి నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా జరిగాయి. కొత్త చెరువు, బుక్కపట్నం లో జరిగిన శ్రీరామ నవమి వేడుకలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్త చెరువు రామాలయం లో ,చెరువు గట్టు మరువ ఆంజనేయస్వామి దేవాలయంలో, తేరు రథోత్సవానికి ,బుక్కపట్నంలో సీతా రాముని కళ్యాణానికి ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన మాజీ మంత్రి కి పురోహితులు పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పుట్టపర్తి నియోజవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు మాట్లాడుతూ,ఆనాడు శ్రీరాముని పాలనే నేటికీ ప్రపంచానికి ఆదర్శం అన్నా రు. ఈనాడు ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో శ్రీరాముని పాలన స్ఫూర్తితో సుపరిపాలన సాగుతోందని పేర్కొన్నారు. శ్రీరాముని పాలన ప్రపంచానికి ఆదర్శ పాలనగా నిలుస్తుందని అన్నారు.భర్త శ్రీరాముడికి భార్యగా ,గృహిణిగా,పిల్లలకు మాత్రుమూర్తిగా, సీతదేవి ఏ విధంగా ఉండాలో సమాజానికి ఆదర్శ మహిళగా నిలిచారు. సమాజంలో అన్నద మ్ములుగా రామ్ లక్ష్మణ్, భరత శతృఘ్నులు ఎలా ఉంటారో చక్క టి ఉదాహరణగా నిలుస్తారా కొనియాడారు. రాముడికి మంచి స్నేహితు డిగా ,నమ్మిన బంటు,విశ్వా సపాత్రుడిగా ఆంజనేయుడు ఒక గొప్ప వ్యక్తిగా నిలిచిపో యారని పేర్కొన్నా రు. ఆనాటి తారక రాముడి పాలనే శ్రీరామ రాజ్యంగా సాగింద నీ, రామా యణ రచించిన ఆదికవి వాల్మీకి మహర్షిని స్మరించుకున్నారు నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన అదే స్ఫూర్తితో సాగిస్తున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్త చెరువు, బుక్క పట్నం మండల టీడీ పీ కన్వీనర్లు శ్రీనివాసులు ,రామకృష్ణ ,సాలెక్కగారి శ్రీనివాసులు,శివ ,నాగేంద్ర ,భాస్కర్ ,భాషా, చింతా మల్లిరెడ్డి, గంగాధర్, కాంట్రాక్టు లక్ష్మీ నారాయణ బండ్లపల్లి రాజు బాలు, సుబ్బారెడ్డి ,వంశీ సయ్యద్ అహ్మద్,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభం ప్రతిష్టాపన...

భక్తులచే నిర్మించిన బైలాంజి నేయస్వామి దేవాలయం, ప్రతిష్టించిన ధ్వజస్తంభం.


ప్రత్యేక అలంకరణలో బైలాంజినేయస్వామి

తెదేపా శ్రేణులతో కలిసి పంచాంగం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాలవ

: వైకాపా సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డిని సన్మానిస్తున్న మండల కన్వీనర్

డి.హీరేహాళ్, ఏప్రిల్ 06 ప్రభాతవార్త:

భక్తుల సహాయ సహకారాలతో గ్రామ పెద్దలు, ఆలయ భక్తమండలి కమిటి సభ్యులు, సర్పంచు రాళ్ల రామలక్ష్మి, భక్తులు భక్తిశ్రద్ధలతో బైలాంజి నేయస్వామి నూతన ఆలయం నిర్మించి ఆలయం ముందు నూతన ధ్వజస్తంభంను ప్రతిష్టాపన చేశారు. డి.హీరేహాళ్ మండలంలోని గొడిశెలపల్లి గ్రామలో ఆదివారం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని విశేష భక్తుల జేజేలతో భక్తుల హర్షధ్వనులు, భక్తుల కోలాహాలం మధ్య ఆలయ కమిటి ముఖ్య సభ్యులు ఉండాల హనుమంతరెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి ఇతర సభ్యుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అనంతరం ధ్వజస్తంభం ప్రతిష్టించారు. అర్చకులు వేకువ జామునే మూలవిరాట్ బైలాంజినేయ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి గంగపూజ, ధ్వజస్తంభం పూజ, రుద్ర హోమం, ప్రతిష్ట హోమం, పూర్ణాహుతి, కూష్మాండబాలి పూజల అనంతరం మహా మంగళహారతి గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచారు. అనంతరం స్వామివారి ఆలయ ఆవరణలో స్వామివారి పూజల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ భక్తమండలి కమిటి సభ్యుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రాయదుర్గం నియోజకవర్గం రూరల్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ బైలాంజినేయస్వామి నూతన ఆలయ, ధ్వజస్తంభం ప్రతిష్టాపన పూజల్లో రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం శ్రీ విశ్వావసునామ సంవత్సరం ఉగాది నూతన సంవత్సర పంచాంగంను ఎమ్మెల్యే కాలవ, రాయదుర్గం నూతన మార్కెట్‌యార్డు ఛైర్మెన్ ఉండాల హనుమంతరెడ్డి, మురడి, చెర్లోపల్లి ఎంపిటిసిలు మొండి మలి కార్జున, బోయ గంగాధర, మండల తెలుగు దేశం కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవను ఆలయ భక్తమండలి కమిటి సభ్యులు, తెదేపా నాయకులు భక్తుల మధ్య సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెదేపా నాయకులు మురడి ఆంజినేయస్వామి మాజీ ఆలయ ధర్మరక్త వెంకటరెడ్డి, న్యాయవాధి రామకృష్ణ, మండల తెదేపా మాజీ కన్వీనర్ మాకాసి వెంకటేశులు, సోమన్నగౌడు, రాము, బీంచే బసప్ప, కురువ శంకర్, శ్రీకాంత్‌రెడ్డి, వన్నా రెడ్డి, బీరగొండ తిప్పేస్వామి, బోయ నాగయ్య, కనిగిరి వన్నూరుస్వామి, ఫోటో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

స్వామివారికి మెట్టు ప్రత్యేక పూజలు రాయదుర్గం నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి డి.హీరేహాళ్ మండల పరిధిలోని గొడిశెలపల్లి గ్రామంలో బైలాంజినేయస్వామి దేవాలయంలో జరిగిన పూజల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా స్వామివారి ఆలయం ముందు నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన వైకాపా శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, మహామంగళహారతి అనంతరం అర్చకులచే తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో డి.హీరేహాళ్ వైకాపా మండల కన్వీనర్ రవీంద్రనాథ్‌రెడ్డి, వైకాపా స్థానిక నాయకులతో కలిసి సమన్వయకర్త మెట్టు ఆయన వెంట ఉన్న పార్టీ నాయకులను సన్మానించారు. రాయదుర్గం మార్కెట్‌యార్డు ఛైర్మెన్, ఉండాల హనుమంతరెడ్డి, మురడి మాజీ ఆలయ ఛైర్మెన్ పద్మనాభవరెడ్డి, జిల్లా కోశాధికారి పాటిల్ నాగిరెడ్డి, టౌన్ కన్వీనర్ మేకల శ్రీనివాస్‌యాదవ్, బూత్ కన్వీనర్ అంజిరెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు రామకృష్ణరెడ్డి, శివరాంరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, కాదలూరు సర్పంచ్ సలహాదారులు సోమలాపురం హనుమంతరెడ్డి, మైనార్టీ నాయకులు రహంతుల్లా, పాటిల్ సోమశేఖర్‌రెడ్డి, మండల వివిధ అనుబంధ విబాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అద్యాత్మిక చింతన భక్తి భావనలతోనే సన్మార్గం
ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ

డి.హీరేహాళ్, ఏప్రిల్ 06 ప్రభాతవార్త:

నేటి ఆధునిక సమాజంలో దెబ్బతింటున్న మానవ సంబంధాల పరిరక్షణకు అధ్యాత్మిక చింతన, భక్తి భావన చాలా అవసమని ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. మనిషిని సన్మార్గంలో నడిపించే జీవన విధానాన్ని అలవర్చుకోవడం ద్వారానే అది సాధ్యమన్నారు. డి.హీరేహాళ్ మండలంలోని గొడిశెలపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఆంజినేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మానవ సంబంధాలు తగ్గిపోతున్న నేపథ్యంలో సాటి మనిషిపట్ల ప్రేమ అభిమానాలతో మెలిగే విధానాన్ని భవిషత్ తరాలకు వివరించాల్సిన బాధ్యత పెద్దలు తీసుకోవాలన్నారు. ఎన్డీయే కూటమిలోని రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబునాకత్వంలో తెలుగు బాషను ప్రోత్సహించడంతో పాటు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో భక్తి భావన పెంపొందించటానికి కృషి చేస్తోందన్నారు. నైతిక విలువ లతో కూడిన జీవన విధానాన్ని అనుసరిస్తూ దేవుడికి దగ్గరవ్వాలని కాలవ సూచించారు. ఈ కార్యక్రమలో డి.హీరేహాళ్ మండల కన్వీనర్ యు. హనుమంతరెడ్డి, ఎంపిటిసి మొండి మల్లి కార్జున, మురడి ఎంపిటిసి గంగాధర, ఓబులాపురం లాయర్ రామకృష్ణ, నాగలా పురం యువ టిడిపి లీడర్ ఎస్. గోవిందు, అనేక మంది టిడిపి నాయకులు, అభిమానులు ఆంజినేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

వెంకటాంపల్లి చిన్నతండాలో 1,000 బొప్పాయి చెట్లు నరికివేత
- గ్రామానికి చెందిన రైతు శివానాయక్ రూ.4 లక్షలు నష్టం

గుర్తుతెలియని వ్యక్తులు నరికేసిన బొప్పాయి చెట్లు

నరికేసిన బొప్పాయి చెట్లను పరిశీలిస్తున్న టీడీపీ మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ తదితరులు

ఉరవకొండ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండల పరిధిలోని వెంకటాంపల్లి చిన్నతండా గ్రామంలో రైతు రమావత్ శివనాయక్‌కు చెందిన 1,000 పైగా బొప్పాయి చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు కొడవళ్ళతో నరికేశారు. శనివారం రాత్రి ఈ ఘటన జరిగినట్లు తెలుస్తుండగా ఆదివారం ఉదయం గుర్తించారు. చెట్ల నరకడంచేత రైతుకు 4 లక్షల రూపాయల మేర పెట్టుబడితోపాటు దిగుబడి నష్టపోయాడు. రైతును ఆర్థికంగా దెబ్బతీయాలని దుండగులు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తెలుస్తో ంది. బాధిత రైతు రమావత్ శివనాయక్ ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...రైతు శివానాయక్ గ్రామంలోని తన 3 ఎకరాల తోటలో 3,000 బొప్పాయి చెట్లను పెంచుతుండగా 7 నెలలు వయసువున్న చెట్లు కాపుకు వచ్చాయి. వారం పది రోజుల్లో కోతలు మొదలు పెట్టాల్సి ఉన్న క్రమంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తోటలోకి చొరబడి 1,000కు పైగా చెట్లను కొడవళ్ళతో నరికేశారు. దీంతో పంటపై పెట్టిన పెట్టుడితోపాటు దిగుబడి కలిపి దాదాపు 4 లక్షల రూపాయల మేర రైతు నష్టపోవాల్సి వచ్చింది. తనకు గ్రామంలో ఎవరితోనూ గొడవలు, శతృత్వంలేదని తనను ఆర్థికంగా దెబ్బతీయాలని ఎవరో ఇలా చేశారని రైతు శివానాయక్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వం తనకు పరిహారం అందించి ఆదుకోవాలని వేడుకొంటున్నాడు. వజ్రకరూరు ఎస్ఐ నాగుస్వామి సిబ్బందితో నరికేసిన బొప్పాయి చెట్లను పరిశీలించి బాధిత రైతు నుండి వివరాలు సేకరించారు.

నరికేసిన బొప్పాయి చెట్లను పరిశీలించిన టీడీపీ మండల కన్వీనర్ : కాగా విషయం తెలియగానే తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ ఇతర నాయకులు గ్రామానికి చేరుక